క్లుప్తంగా

వాయిద్యాల వితరణ



వాయిద్యాలను అందిస్తున్న సింహాద్రి

పెదబయలు: సంక్రాంతి పండగ సందర్భంగా కిముడుపల్లి గ్రామంలో ప్రతీ మూడేళ్లకు నిర్వహించే భారీజం పండగ జరుపుకుంటారు. ఇందులో భాగంగా ఈ ఏడాది నిర్వహించనున్న పండగ కోసం గ్రామస్తులు, నిర్వాహకులకు గిరిజన సంప్రదాయ వాయిద్యాలను గిరిజన ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షుడు కోడా సింహాద్రి తన తండ్రి కోడా కృష్ణందొర జ్ఞాపకార్థం అందజేశారు. ఈ మేరకు దుడుము, డప్పు, నరిగ తదితర వాయిద్యాలను అందించారు. భారీజం ఉత్సవాలు విజయవంతం చేయాలని కోరారు. గ్రామ పూజారి సత్యనారాయణ, రవికాంత్ నాయుడు, పురుషోత్తం, పరమేష్ కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

పేకాట, పందాలు నిర్వహిస్తే చర్యలు

కొయ్యూరు: సంక్రాంతి సందర్భంగా పేకాట, కోడిపందాలు నిర్వహించినా చర్యలు తీసుకుంటామని సీఐ స్వామినాయుడు శుక్రవారం హెచ్చరించారు.సంక్రాంతిని సంతోషాలతో జరుపుకోవాలని కోరారు. కోడి పందాలు, చిత్తులాట ఆడరాదన్నారు. దీనిపై నిఘా ఉంచామన్నారు. ఇక సంక్రాంతిని పురస్కరించుకుని ఎవరూ మద్యం సేవించి వాహనాలు నడపవద్దన్నారు. దీని మూలంగా ప్రమాదాలు జరిగితే వారిపై ఆధారపడిన కుటుంబాలు వీధిన పడతాయన్నారు. అంతా సంక్రాంతిని జరుపుకోవాలని కోరారు.

వాలీబాల్ కిట్ల పంపిణీ



వాలీబాల్ కిట్లు అందజేస్తున్న సీఐ అశోక్‌కుమార్

గూడెంకొత్తవీధి: సంక్రాంతి పేరుతో గిరిజన గ్రామాల్లో కోడిపందాలు, పేకాటలు వంటి అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యక్రమాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ అశోక్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని గిరిజన యువకులకు శుక్రవారం వాలీబాల్ కిట్లు పంపిణీ చేశారు. పండగలను సంప్రదాయబద్ధంగా జరుపుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వంటివి మానుకోవాలని హితవుపలికారు.


నూతన కమిటీకి అభినందనలు



ఎన్నికైన జిల్లా పశుసంవర్ధక శాఖ సహాయకుల కార్యవర్గం

పాడేరురూరల్: జిల్లా పశుసంవర్ధక శాఖలో పని చేస్తున్న సహాయకుల జిల్లా కమిటీని ఎన్జీవోస్ అధ్యక్షుల ఆధ్వర్యంలో శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా పి.రామకృష్ణ, కార్యదర్శిగా శెట్టి త్రినాధరావులు ఎన్నికైయ్యారు. వీరితో పాటు 9 మందిని కార్యకర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. నూతన కార్యవర్గాన్ని పలువురు అభినందనలు తెలిపారు.

అగ్నిప్రమాద బాధితులకు సాయం



బాధితులకు సరకులు, దుస్తులు అందిస్తున్న గిరిజన సంఘం నాయకులు

రాజవొమ్మంగి: మండలంలోని పెద్దగ్రంగి గ్రామంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో తాటాకిల్లు దగ్ధమై, సర్వం కోల్పోయిన బాధిత కుటుంబానికి స్థానిక గిరిజన సంఘం నాయకులు శుక్రవారం సాయమందించారు. బాధిత కాకూరి వెంకటరమణ కుటుంబానికి బియ్యం, నిత్యావసర వస్తువులు, దుస్తులు, వంట పాత్రలు కొంత నగదు అందజేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం పక్కా గృహం మంజూరు చేయాలని కోరారు. సర్పంచ్ సూరిబాబు, సభ్యులు సింహాద్రి, విష్ణు, శ్రీనివాస్, నూకరాజు, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు అండగా ప్రభుత్వం

- అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ
- గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం



గిరిజన మహిళకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

అనంతగిరి: నాన్ షెడ్యూల్డ్ ప్రాంతాల్లో జీవిస్తున్న గిరిజనులకు అండగా ఉంటానని, అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. మండలంలోని భీంపోల్ పంచాయతీ కొత్తవలస, లువ్వా, భీంపోల్ గ్రామాల్లో శుక్రవారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో 319 గడపలను సందర్శించారు. ఉదయం 6 గంటలకు ఆయా గ్రామాలకు చేరుకున్నారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మాట్లాడుతూ మండలంలోని రొంపల్లి, భీంపోల్, గరుగుబిల్లి, గుమ్మకోట, ఎస్.ఆర్.పురం ఐదు పంచాయతీ నాన్ షెడ్యూల్డ్ పంచాయతీలు కావడంతో గిరిజనులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఐదు పంచాయతీల్లో 90 శాతం మంది గిరిజనులు జీవిస్తున్నప్పటికీ నాన్ షెడ్యూల్డ్ కావడంతో ప్రభుత్వం నుంచి గిరిజనులకు అందాల్సిన పథకాలకు అర్హత కోల్పోతున్నారని, దీనిపై సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లామన్నారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సానుకూలంగా స్పందించారని, టీఏసీలో తీర్మానం జరిగిందన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం గిరిజనులకు ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని ఎమ్మెల్యేగా పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. గడప గడప నిధులతో గ్రామాలను అభివృద్ధి బాటలో నడిపిస్తామని హామీ ఇచ్చారు. గిరిజనుల అభ్యున్నత్యే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందన్నాకార్యక్రమంలో ఎంపీపీ శెట్టి నీలవేణి, ఎంపీటీసీలు అశోక్, తాటినాయుడు, సర్పంచ్ సీతయ్య, వైస్ సర్పంచ్ అప్పలకొండ, మండల పార్టీ అధ్యక్షుడు శెట్టి ఆనంద్, నాయకులు చిన్నయ్య, స్వామి, గంగులు తదితరులు పాల్గొన్నారు.

వచ్చేనెల 20, 21 తేదీల్లో గంగమ్మ తల్లి ఉత్సవాలు



సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ రమేష్

ముంచంగిపుట్టు: మండలంలోని సుజనకోట గ్రామంలో వెలసిన శ్రీ గంగమ్మతల్లి మహోత్సవాలను ఫిబ్రవరి 20, 21వ తేదీల్లో నిర్వహించనున్నట్టు సర్పంచ్ వి.రమేష్ అన్నారు. సుజనకోట గ్రామ రచ్చబండ వద్ద శుక్రవారం గంగమ్మ తల్లి పండుగ నిర్వహణపై ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గ్రామస్తులు సమావేశం నిర్వహించారు. అందరి సలహాలు, సూచనలను తీసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ ఫిబ్రవరి 13న దేవుడి ఊరేగింపు, 20న జాగరణ మహోత్సవము, 21న మొక్కులు, ప్రత్యేక పూజలు నిర్వహించనున్నామన్నారు. గంగమ్మతల్లి పండుగను విజయవంతం చేసేందుకు అందరూ సహకరించాలన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు.గిరిజన సంస్కృతి, సంప్రదాయం ఉట్టిపడేలా ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. గ్రామ పెద్దలు నీలకంఠం, నాగేశ్వరరావు, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

రామాలయంలో ప్రత్యేక పూజలు



పూజల్లో పాల్గొన్న భక్తులు

ఎటపాక: భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామి వారికి శుక్రవారం విలాసోత్సవం వైభవంగా నిర్వహించారు. వైకుంఠ ఏకాదశి ప్రయుక్త అధ్యయనోత్సవాల్లో భాగంగా ఎటపాక మండల పరిధిలోని గోకులారామంలో ఈ వేడుకను జరిపించారు. తొలుత మేళతాళాలు, భజనలు, వేద పండితుల మంత్రోచ్చారణలతో స్వామి వారిని పల్లకిలో ఊరేగించారు.వనవిహారి మండపంలో స్వామి వారిని ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఉత్సవంలో భక్తులు పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. హరిశ్చంద్రనాయక్ దంపతులచే నిర్వహించిన ఈ కార్యక్రమంలో రామాలయం ఈవో శివాజీ, సిబ్బంది పాల్గొన్నారు.

గిరిజనుల ఆర్థిక బలోపేతానికి కృషి



బూసిగూడెంలో ఆదివాసీలకు అందజేసిన దుస్తులు, నిత్యావసరాలతో దాత

రంపచోడవరం: గిరిజనులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నట్టు జాతీయ ఆదివాసీ సంరక్షణ సమితి కన్వీనర్ కారం సీతారామన్నదొర(ఢిల్లీ బాబు) అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండలంలోని చిలకమామిడి, బూసిగూడెం గ్రామాల్లో పేద ఆదివాసీ కుటుంబాలకు సంఘం తరపున దుస్తులు, దుప్పట్లు, స్వీట్లు ,నిత్యావసర సరకులు, కూరగాయాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. తమ సంఘం తరుపున అనేక సేవ కార్యక్రమాలు చేస్తున్నట్టు తెలిపారు. మాజీ సర్పంచ్ లచ్చిరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ వెంకటరెడ్డి, ఆదివాసీ సంఘం నాయకులు కుమార్, ప్రతాప్‌దొర, భూమిరెడ్డి, శేఖర్, ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ సేవలపై విస్తృతంగా అవగాహన



జోలాపుట్టులో పోస్టల్ సేవలపై అవగాహన కల్పిస్తున్న పోస్టల్ సిబ్బంది

ముంచంగిపుట్టు: మండలంలోని జోలాపుట్టు, సుజనకోట, జర్జుల, దొడిపుట్టు, బుంగాపుట్టు, పెదగూడ, బూసిపుట్టు గ్రామాల్లో బీపీఎంలు, ఏబీపీఎంలు శుక్రవారం పర్యటించి పోస్టల్ సేవలపై విస్తృత అవగాహన కల్పించారు. అరకు సబ్ డివిజన్ ఐపీవో బి.ఉపేంద్ర ఆదేశాల మేరకు పోస్టల్ సిబ్బంది గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి పోస్టల్ పొదుపు ఖాతాలు, బీమా, ఎస్‌బీ, ఆర్‌డీ, సుకన్య, ఆర్‌పీఎల్‌ఐ, పీఎల్‌ఐ, ఐపీపీబీ తదితర సదుపాయాలపై అవగాహన కల్పించి, కరపత్రాలను పంపిణీ చేశారు. పోస్టల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు ,అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు చిన్నరాజు, సురేష్, రేఖ, కృప, తులసి, రోజా, రాకేష్‌లు తదితరులు పాల్గొన్నారు.

మన్యంపై మంచు దుప్పటి



రాజవొమ్మంగిలో కురుస్తున్న మంచు

రాజవొమ్మంగి: మన్యంలో ఉదయం 9 గంటలు అయినా మంచు తెరలు వీడడం లేదు. సాయంత్రం నుంచి చలిగాలలు వీస్తున్నాయి. దీంతో ఇబ్బందులు పడుతున్నారు. ఉపశమనం పొందేందుకు చలిమంటలు వేస్తున్నారు. వాహనచోదకులు లైట్ల వెలుతురులో రాకపోకలు సాగిస్తున్నారు.

రాజవొమ్మంగి పరిసరాల్లో గురువారం అర్ధరాత్రి కనిష్టంగా 12 డిగ్రీల సెల్సియస్ నమోదు కాగా శుక్రవారం సాయంకాలం కూడా అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదైనట్టు అధికారులు తెలిపారు. మరోవైపు మంచు పరదాల్లో మన్యం అందాలను ఆస్వాదించేందుకు పర్యాటకులు తరలివస్తున్నారు.

విద్యా శాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి



మంత్రి బొత్స సత్యనారాయణను కలిసిన పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, నర్సింగరావు దంపతులు

పాడేరురూరల్: విద్యాశాఖ మంత్రి, జిల్లా పార్టీ రీజనల్ కో–ఆర్డినేటర్ బొత్స సత్యనారాయణను విజయనగరంలో ఆయన నివాసంలో శుక్రవారం పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యులు తమర్బ నర్సింగరావు దంపతులు మర్యాదపూర్వకంగా కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో భాషా వలంటీర్లను తిరిగి విధులలోకి తీసుకుని రావడంలో విద్యా శాఖ మంత్రి సత్యనారాయణ కృషి మరువలేనిదన్నారు. మంత్రికి ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

నోరూరిస్తున్న వొరుగులు

- దుంపలతో కూరల తయారీ
- నిల్వచేసి ఏడాది పొడవునా ఉపయోగం



గిరిజనులు తయారుచేసిన గుమ్మడి వొరుగులు



చామదుంప వొరుగులు



బంగాళదుంప వొరుగులు



టమాటా వొరుగులు

పెదబయలు: మన్యంలో గిరిజనుల ఆహార అలవాట్లు విభిన్నంగా ఉంటాయి. ఇందులో భాగంగా వివిధ కూరగాయలతో చేసే వొరుగులు ఒకటిగా చెప్పవచ్చు.. గిరిజనులు అమిత ఇష్టంగా వొరుగులను వినియోగిస్తారు. వొరుగులు పూర్తిగా ఎండలోనే ఎండితే ఎక్కువ కాలం పాడవ్వకుండా ఎక్కువ కాలం నిల్వ ఉంటుంది. గిరిజనులు తాము పండించిన ఆకు కూరలు, దుంపలు తీసుకుంటూ వొరుగులు కూరగా ఉపయోగిస్తున్నారు.పూర్వీకులు నుంచి వొరుగుల తయారీ ఆచారంగా వస్తోంది. గుమ్మడికాయ వొరుగులు, చామదుంప, బంగాళదుంప, బీన్స్, టమాట, పనసతొనల, అడ్డపిక్కలను వొరుగులుగా తయారు చేస్తారు. కొంతమంది గిరిజనులు మాంసాహార వంటకాలతో వొరుగులు కలిపి కూరగా వండుతున్నారు. చామదుంప, బంగాళదుంప, బీన్స్, టమాట, పనసతొనలను సేకరించి, బాగా ఉడికించి, ఎండిన తరువాత ఎక్కువ కాలం నిల్వ ఉండేందుకు గాను మట్టి కుండలు, వెదురుబుట్టల్లో భద్రతపరుస్తారు. నెలల తరబడి భద్రపరిచిన వొరుగులు రుచికరంగా ఉంటాయని పలువురు గిరిజనులు చెబుతున్నారు.

గుమ్మడి సాగు.. లాభాలు బాగు



విక్రయించేందుకు తీసుకువచ్చిన గుమ్మడికాయలు

జి.మాడుగుల: ఏజెన్సీ ప్రాంతాల్లో గుమ్మడికాయల సాగుతో రైతులు ఆర్థిక ఆసరా పొందుతున్నారు. ఈ ఏడాది గిరిజన రైతులు విస్తారంగా సాగు చేసి అధిక దిగుబడులు సాధించారు. ఇళ్ల వద్ద, పంట పొలాలు, గరువులోను అంతర పంటగా రైతులు సాగు చేస్తున్నారు.గుమ్మడి పంటను ఎక్కువగా ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలలో విత్తనాలు నాటితే డిసెంబర్ రెండో వారం నుంచి పంట చేతికి వస్తుంది. ఏజెన్సీలో జరిగే వారపు సంతలకు గిరిజన రైతులు గుమ్మడి కాయలను తరలించి విక్రయిస్తున్నారు. సంక్రాంతి పండగకు ఏజెన్సీలో గుమ్మడి కాయల వినియోగం ఎక్కువగా ఉంటుంది. దీంతో వారపు సంతల్లో జోరుగా అమ్మకాలు జరిగాయి. గుమ్మడికాయ సైజును బట్టి ధరలు రూ.50 నుంచి రూ.150 వరకు విక్రయాలు జరుగుతున్నాయి.

పాదు వచ్చే వరకు జాగ్రత్తలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని రైతులు చెబుతున్నారు. దీంతో గుమ్మడి కాయలు పండించిన రైతులకు సిరుల పంటగా మారింది. గుమ్మడి సాగు ద్వారా వచ్చే ఆదాయంతో సంక్రాంతికి ఇంటిల్లిపాదికి కొత్త దుస్తులు, నిత్యావసర సరుకులు కొనుగోలు చేసి పండుగ సందడి చేస్తారు.

గ్రామాల్లో ఎమ్మెల్యే పాల్గుణ పర్యటన



జెడ్పీటీసీ మాజీ సభ్యుడు శ్రీరాములును సత్కరిస్తున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

డుంబ్రిగుడ: గిరిజన ప్రాంతాల్లోని కొన్ని గ్రామాల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు జరుగుతున్నాయి. దీంతో గిరిజన పల్లెల్లో సందడి నెలకొంది. ఈ నేపథ్యంలో అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ పలు గ్రామాల్లో శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. కుటుంబసభ్యులతో కలిసి పండగను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఇందులో భాగంగా డుంబ్రిగుడ మండల కేంద్రంలోని పర్యటనలో భాగంగా వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు శ్రీరాములును అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ కలిశారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న శ్రీరాములును అభినందిస్తూ శాలువా కప్పి సన్మానించారు.

ఆలయాల పరిరక్షణకు కృషి



సంతకాలు సేకరిస్తున్న పాకలపాటి గురుదేవుల సంఘం కన్వీనర్ మత్స్యరాజు

జి.మాడుగుల: మండలంలోని పనసలపాడు, జోగులపుట్టు గ్రామాల్లో పాకలపాటి గురుదేవుల సంఘం కన్వీనర్ మత్స్యరాస మత్స్యరాజు, కమిటీ సభ్యులు సెగ్గె సత్యనారాయణ నాగేశ్వరరావు తదితరులు శుక్రవారం పర్యటించారు. వారు మాట్లాడుతూ దేవాలయాల పరిరక్షణకు కృషి చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా దేవాలయాలు, ఆలయ భూములు ఆక్రమణకు గురికాకుండా పరిరక్షించాలని కోరుతూ కోటి సంతకాల కార్యక్రమం చేపడుతున్నట్టు తెలిపారు. మోహన్‌దాస్, జోగిరాజు, బాబూరావు, మల్లిబాబు, కృష్ణగోపినాథ్, దారకొండ తదితరులు పాల్గొన్నారు.

పల్లెగూటికి పండగొచ్చింది....

- సంక్రాంతి సందర్భంగా కిటకిటలాడిన సంతలు
- జోరుగా వస్త్ర వ్యాపారం



సందడిగా అరకులోయ మెయిన్‌రోడ్డు



అరకు సంతలో దుస్తులు కొనుగోలు చేస్తున్న గిరిజనులు



గాజులు కొనుగోలు చేస్తున్న మహిళలు

అరకులోయ రూరల్: ఏజెన్సీలో పల్లెలు సంక్రాంతికి ముస్తాబయ్యాయి. ఇళ్లన్నీ పండగ కళ సంతరించుకున్నాయి. వీధులన్నీ రంగు రంగుల ముగ్గులు, గొబ్బెమ్మల అలంకరణతో అందంగా దర్శనమిస్తున్నాయి. బంధు, మిత్రుల రాకతో పల్లెలు మరిసిపోతున్నాయి. అరకులోయలోని దుకాణాలు కిటకిటలాడాయి. పండగ సందర్భంగా కొత్త దుస్తులు, నిత్యావసర సరకులు, ఇతరత్రా సామగ్రి కొనుగోలుకు గిరిజనం తరలివచ్చారు. సంతలు జనంతో కిటకిటలాడాయి.



చింతపల్లిలోని పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

సంతకు పండగ శోభ

డుంబ్రిగుడ: మండలంలోని అరకు వారపు సంతలో సంక్రాంతి కళ వచ్చింది. సంతలో వస్త్ర దుకాణాలు కిటకిటలాడాయి. గాజులు, కుండలు, అటవీ ఉత్పత్తులు విక్రయాలు జోరుగా జరిగాయి. జీలుగుకల్లు విక్రయించారు. పండగను పురస్కరించుకొని సంతలో దుస్తులు, ఇతరత్రా వస్తువుల కొనుగోలుకు స్థానికులతో శివారు గ్రామాల నుంచి గిరిజనులు వచ్చారు. సంతలో బుడియాలు సందడి చేశారు.

చింతపల్లి: స్థానిక విజ్ఞాన భారతి పాఠశాలలో జరిగిన సంక్రాంతి వేడుకలో చిన్నారులు సందడి చేశారు. భోగి మంటలు వేసుకుని గిరిజన సంప్రదాయ నృత్యాలను ప్రదర్శించారు. వేడుకలు చూసేందుకు స్థానికులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు.

ఐసీడీఎస్ ఆధ్వర్యంలో..

వై.రామవరం: ఐసీడీఎస్ సీడీపీవో దీప్తి ఆదేశాల మేరకు ఐసీడీఎస్ మండల సూపర్‌వైజర్ బాల త్రిపురసుందరి ఆధ్వర్యంలో మండలంలోని పి.యర్రగొండ గ్రామ అంగన్‌వాడీ కేంద్రం వద్ద శుక్రవారం సంక్రాంతి సంభరాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎంపీపీ కడబాల ఆనందరావు, జెడ్పీటీసీ సభ్యురాలు కర్ర వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ వలాల విశ్వమ్మ, ఎంపీటీసీ వీరమళ్ల సుబ్బలక్ష్మి, సర్పంచ్ పల్లాల రాజేశ్వరి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో అంగన్‌వాడీ సిబ్బంది ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ముగ్గుల పోటీలు, థింసా నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. భోగిమంట వేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.



మట్టి కుండల విక్రయాలు



వై.రామవరం మండలం పి.యర్రగొండలో థింసా నృత్యం చేస్తున్న ప్రజాప్రతినిధులు, అంగన్‌వాడీ సిబ్బంది

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు



అడ్డతీగల శివారున రైస్‌మిల్లు వద్ద స్పీడ్‌స్టాపర్ డ్రమ్ములను ఏర్పాటుచేసిన పోలీసులు

అడ్డతీగల: రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని సీఐ వై.రాంబాబు చెప్పారు. మండల కేంద్రంలో పలు ప్రమాదకర ప్రదేశాల్లో వాహనాల వేగ నియంత్రణకు రహదారికి ఇరువైపులా డ్రమ్ములు ఏర్పాటుచేసినట్టు తెలిపారు. ఇందులో భాగంగా అడ్డతీగల శివారులో రైస్‌మిల్ ఎదురుగా, అడ్డతీగల–రంపచోడవరం రహదారిలోని మలుపు వద్ద, వేటమామిడిలోని పాఠశాల ఎదురుగా స్పీడ్‌స్టాపర్ల డ్రమ్ములను ఏర్పాటుచేశారు. వాహనచోదకులు ఖచ్చితంగా ఆయా ప్రాంతాలకు వచ్చేసరికి వాహనం వేగం తగ్గించి డైవర్షన్‌లో అప్రమత్తంగా నెమ్మదిగా వెళ్లాలని సీఐ రాం